# పునరావలోకనం చేయు సిలువ

# (12:32)

రచయిత నోట్: ఏప్రిల్ 16 నాటి వారం1995లో ఈ ప్రపంచమే అంతమౌ తుందేమోనన్నంత సంభవం జరిగింది. సోమవారం ప్రొద్దున్న, హృద్రోగ ఛాయలు కనిపించిన నా స్నేహితునికి ప్రాంతీయ ఆస్పత్రిలో పరీక్షలు జరిగాయి. నా స్నేహితుడే పరీక్షలకు కలత పడలేదు, ఆశాభావంతోనే ఉన్నాడు. కాని మధ్యాహ్నవేళకు డాక్టరు అతని పరిస్థితి శ్రుతి మించిందని చెప్పాడు. అంబులెన్స్ ఒకటి, అతనికి రేపు జరగవలసిన ఆపరేషన్‌కు అనుకూలంగా అతణ్ణి 50 మైళ్ల దూరంలో రాజధాని నగరంలో ఉన్న పెద్ద ఆస్పత్రికి తరలించింది. సోమవారం సాయంకాలం మా సంఘంలోని పెద్దలలో ఒకరు సాఫ్ట్ బాల్ గేమ్‌ను ఏర్పాటు చేస్తూ ఉండగా ఒక ఎగిరే బంతి బలంగా వచ్చి అతని కన్నుకు తగిలింది. హుటా హుటీగా అతడు ఆస్పత్రికి వెళ్లాడు. అతడు కంటిచూపు శాశ్వతంగా కోల్పోయాడు. అదే రాత్రి, ఆ సమయానికి నాకు తెలియకపోయినా, ఒక ప్రాంతీయ యూనివర్సీటీలో చదివే క్రైస్తవ యువతి కార్లు నిలిపే చోటునుంచి అపహరించబడింది. ఆ యువతి స్నేహితులు, యూనివర్సీటీ అధికారులు అక్కడి పోలీసులు ఆమెకోసం తీవ్రంగా గాలించారు. మంగళవారం మధ్యాహ్నం ముదిరాక, ఆమె శవం పల్లె ప్రాంతంలోని నిర్మానుష్యమైన రోడ్డుమీద కారు ట్రంక్‌లో కనబడినట్టు దిగ్భ్రాంతిని కలిగించే వార్త తెలిసింది. ఇలాంటి నేరాలు పెద్ద నగరాలలో సామాన్యంకాని మా ఊళ్లో ఇలాంటివి జరుగుతాయని ఊహించలేం. మరుసటి దినం ప్రొద్దున్న ప్రార్థనావేళలో ఆమెను గురించిన సంతాప సభ జరిగింది. సాధారణంగా వాగుడు కాయలైన విద్యార్థులు ఆ మందిరంలో నిశ్శబ్దంగా ఉండి ముప్పై నిముషాల తర్వాత కలతచెందిన గుండెలతో కంటినీరు చారికలు కట్టిన ముఖాలతో బయటకు కదిలారు.

ప్రార్థనా కార్యక్రమంనుండి ఆఫీసులోనికి వెళ్లి కూర్చున్నానో లేదో ఓక్లహోమా సిటి ఫెడరల్ ఆఫీసు బిల్డింగ్ మీద బాంబు వేశారని, రెండువందల మంది ప్రజలు చనిపోయారని ఒకడు పరుగెత్తుకొంటూ వచ్చి నాకు చెప్పాడు! ఇంకా మూడు రోజుల కాలంలో ఏం జరుగబోతుంది? తరువాత ఏమి జరుగబోతుంది? అంతా అయోమయంగా ఉంది.

ఈ విపత్తులను గూర్చి అర్థం చేసికొనడానికి మనం తంటాలుపడుతుండగా, ఆదివారం ఏమి ప్రసంగించాలా? అనే వాటిమీదికి ధ్యానంపోయింది. ఈలాటి సంభవాలు జరిగిన తరువాత వారపు ఆరంభంలో ఏమి చెప్పవచ్చు? ఈలాటి సమయంలో సంఘానికి ఏమి అవసరం? లేక ఏమి వినగోరుతుంది? యోహాను సువార్త పాఠాల వరుసలో నేను ఇరవైయ్యారు వారాలు లోతుకు దిగియున్నాను. నేను యోహానునే కొనసాగించాలా లేక ఆ వారమంతటిలో జరిగిన భారభరితమైన సంభవాలను గూర్చి మాట్లాడాలా? అట్టి పరిస్థితులలో "క్రీస్తు సిలువయొద్దకు తిరిగి రండని" ఆ ఆదివారం మాట్లాడడానికి ప్రార్థనా పూర్వకంగా తీర్మానించుకున్నాను.

---

మేము ఆదివారాన పలు రకాలైన భావాలతోను, తలంపులతోను కూడి వచ్చాం. మనం రావాలనే ఉద్దేశంతోనే కొన్ని సార్లు వస్తాం. ఇతర సమయాల్లో కూడాలనే కోరికతో వస్తాం. ఈ ఆదివారం ప్రత్యేకంగా గత వారంలో జరిగిన సంభవాలను బట్టి మనం యిక్కడ ఉండవలసి వచ్చింది. ప్రతి ఒక్కరిని ఆదరించి వారిని ఉత్సాహపరచాలి. మరియు లోకంలో ఏమి జరుగుతుందో జ్ఞాపకం చేసుకోవాలి. నేడు, అనేక ఆదివారముల కంటెను మరి ఎక్కువగా, మనకు ప్రభురాత్రి భోజనం కావాలి.

మనకు ప్రభురాత్రి భోజనం కావాలి ఎందుకంటె ఆ భోజనం జ్ఞాపకం చేసే సిలువను గూర్చి తలంపు కలిగియుండాలి. గత వారమంతా గిర గిర తిరిగే చిన్న పిల్లలవలె అటు యిటు తిరిగాం కండ్లు తిరిగిన పిల్లలవలె, లోకమంతా మా పైనుంచే ఎగిరిపోతుందా అనుకుంటూ, బేలన్స్ తప్పిపోయినవారమైనట్టున్నాం. ఆ సమయంలో ఏదో ఒకదాన్ని పట్టుకోవాలని – కదలనిది స్థిరమైనది ఏదో ఒకటి కావాలని చూస్తాం. మన చేతులతో గట్టిగా వాటేసుకొని, మన కండ్లు తిరగడం మాని మన రెండు కాళ్లమీద మనం స్థిరంగా నిలిచేవరకు అలాగే ఉంటాం. నేడు, గత ఏడు దినాల్లో జరిగిందంతా జరిగిపోగా, మనం సిలువను గట్టిగా పట్టుకున్నట్టు కనుగొంటాం.

నేను రోగినైయున్నప్పుడు, మనోభావాలు చెదిరిపోయి, సమయ జ్ఞానాన్ని కోల్పోతాను. నా జబ్బు తగ్గడానికి నేను చాలా రోజులు ఇంట్లోనే ఉండవలసిన రోజులను గుర్తు చేసుకుంటున్నాను. సాధారణంగా, కొంచెం సుమారుగా ఉన్నట్టు నా కనిపించినప్పుడు, “ఇది ఏ రోజో నాకు తెలియలేదే, ఆదివారం వస్తేగాని నేను మరల క్రమమైన పనిలో పడను” అని నేననుకొంటాను. మా కలత తగ్గి చేరిన ఈ వారం కూడా ఆలాగే అనిపించింది.

అలెగ్జాండర్ సోల్జనిచ్ ఒక రష్యా రచయిత. స్టాలిన్‌కు సంబంధించిన పని శిబిరంలో అతడు ఎనిమిది సంవత్సరాలు గడిపాడు. ఆ కష్ట సమయంలో కనీసం ఒక్కరోజు అతని ఆశ అంతరించింది ప్రాణాలనే వదలుకోడానికి సిద్ధపడ్డాడు. అతడు జబ్బుపడి, అలసిపోయి నిరాశచెందాడు. ఒక రకమైన పారతో పని చేస్తుండగా సోల్జనిచ్ తన పనిమాని ఒక చెక్క బెంచ్ దగ్గరకు నడిచిపోయి, కూర్చుండి, అతడు ఏమి చేశాడో కావలివాడు చూడడానికి వేచియున్నాడు. ఏమి జరుగుతుందో అతనికి తెలుసు. ఎందుకంటే అలా జరగడం అతడు అనేక పర్యాయాలు చూచాడు. ఆ మనిషి పారను తీసికొని దానితో దాన్ని కొట్టి చంపుతాడు. ఏదియెలాగున్నా, ఈ రోజు మాత్రం కావలివాడు కాకుండ వేరొకడు సోల్జనిచ్ కూర్చుండగా చూచాడు. వొంగిపోయిన వృద్ధుని ముఖంలో ఏ విధమైన భావాన్ని వ్యక్తపరచకుండ, నడిచి వెళ్లి సోల్జనిచ్‌తో కూడా కూర్చున్నాడు. తన దగ్గర ఉన్న చేతి కర్రతో సోల్జనిచ్ కాళ్ల ముందున్న ఇసుకలో సిలువను గీచాడు. అతని నిరాశ తొలిగింపబడింది, సత్యము తన ఆత్మలోనికి పరుగులిడింది, ధైర్యం వచ్చింది, జీవించడానికి గల కారణం తన హృదయంలో పునర్జీవింపబడింది. అతడు నిలిచి, తన పార పట్టుకొని, తిరిగి పనికి వెళ్లాడు. సంవత్సరాల తరువాత అతని రచనలు లక్షలాది మందిని ప్రేరేపించాయి. ఇసుక మీద గీయబడిన సిలువ సోల్జనిచ్ యొక్క ఆశను పునరుద్ధరించింది, ఆ విధంగా అతని ప్రాణము రక్షింపబడింది. అలా పునరుద్ధరించిన

సిలువ బలమునే నేడు మనం కూడా వెదుకుతున్నాం.

క్రొత్త నిబంధన అంతటిలో, లేఖనాలు మనలను సిలువ వద్దకు పిలుస్తున్నాయి. ఒకవేళ సంఘం నూతనమైన సవాళ్లను ఎదుర్కొననివ్వండి, భయంకరమైన సమస్య లేక కలతపరచే విషయమేగాని ఎదురైనా, "సిలువవైపు చూడుమని" దైవ ప్రేరేపితులైన లేఖకులంటున్నారు! వేల సంవత్సరాల క్రితం ఆయా పరిస్థితులలో వారు ఎలా చూచారో యింత కాలం తరువాత మనం ఎలాటివి ఎదుర్కొన్నా అదే సిలువ సహాయపడుతుందని మనం జ్ఞాపకం చేయబడుతున్నాం.

## విభజనకు జవాబు

తుఫాను నీటిలో సిలువ ఎలా నడిపిస్తుందో ఒక ఉదాహరణ కొరింథీయులకు పౌలు మొదటి పత్రికలో కన్పిస్తుంది. దాని ఆరంభమందు ఆ స్థానిక సంఘముతో ఉండినందున పౌలుకు దాని పట్ల ప్రత్యేకమైన ప్రేమ ఉండింది. అదే సమయంలో, ఆ సంఘాన్ని విడదీయడానికి లేచిన అనేక వివాదాల, సమస్యలవలన అతడు బహుగా బాధపడ్డాడు. తన పత్రిక యొక్క పరిచయంలో, ఏకమైయుండుడని అతడు వారిని బతిమాలుకున్నాడు:

> సహోదరులారా, మీరందరు ఏకీభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను ఏకతాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మునుగూర్చి క్లోయె యింటివారివలన నాకు తెలియవచ్చెను (1 కొరింథీ. 1:10, 11).

అలాటి సమస్యకు పరిష్కార మార్గమేమి? అది సిలువ అని పౌలు అంటాడు!

> మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము (1 కొరింథీ. 1:23).
>
> నేను, యేసుక్రీస్తును అనగా, సిలువవేయబడిన యేసు క్రీస్తును తప్ప, మరిదేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని (1 కొరింథీ. 2:2).

"సిలువవైపు చూడండి," "విభజనను మీరు జయింతురు" అని పౌలు వారికి చెప్పాడు.

## బాధకు జవాబు

కష్ట కాలములలో సంఘాన్ని సిలువ ఎలా నడిపిస్తుందో 1 పేతురునందు రెండవ ఉదాహరణ కన్పిస్తుంది. కష్టపడే సందర్భంలో అది వ్రాయబడింది. అప్పుడు క్రైస్తవులు తమ విశ్వాసం నిమిత్తము బాధలనుభవిస్తున్నారు. కష్ట కాలములలోను ఆదరణకొరకును సమయోచిత సహాయము కొరకును ఎక్కడికి వెళ్లతారు? సిలువ చెంతకు వెళ్లుమని పేతురు తెలియజేస్తాడు!

> క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచిపోయెను. **ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు.** ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను. మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి (1 పేతురు 2:21–24; ఒత్తి పలకడం నాది).

"సిలువవైపు చూడు," "అప్పుడు నీ బాధలతో సర్దుకొని పోడానికి మార్గం నీకు కన్పిస్తుందని" పేతురు అంటాడు.

## దోషానికి జవాబు

శ్రమలు, బాధలు అనేవాటిగుండా క్రైస్తవులను సిలువ నడిపించే మార్గమునకు మూడవ ఉదాహరణ గలతీయులలో కన్పిస్తుంది. క్రొత్త నిబంధన అంతటిలో గలతీయులకు ముందుగా వ్రాయబడింది కావచ్చు. తన మొదటి సువార్త ప్రయాణంలో ప్రారంభించడానికి పౌలుకు సహాయపడిన స్థానిక సంఘాలను పాడుచేసే లీగలిజంను ఎదుర్కొనడానికి గలతీయులకు (పత్రిక) వ్రాయబడింది. తన ప్రయాణాలలో అబద్ధ బోధకులు పౌలును వెంబడించి, క్రైస్తవులు రక్షింపబడాలంటే మోషే ధర్మశాస్త్రానికి లోబడాలని బోధిస్తున్నారు. సంఘం యొక్క ఉనికినే ఆ అబద్ధం దెబ్బ తీసేలా ఉంది. అబద్ధ బోధలను, అబద్ధ బోధకులను ఎదుర్కొనడంలో సహాయము పొందడానికి క్రైస్తవులు ఎక్కడికి పోతారు? వారు సిలువ చెంతకు పోవాలని పౌలు అంటాడు.

> ధర్మశాస్త్రముచేత ఎవడును దేవునియెదుట నీతిమంతుడని తీర్పు తీర్చబడడను సంగతి స్పష్టమే. ఏలయనగా – "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును." ధర్మశాస్త్రము విశ్వాససంబంధమైనది కాదు గాని "దాని విధులను ఆచరించువాడు వాటివలననే జీవించును." ... క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపమునుండి విమోచించెను; ఇందును గూర్చి "–మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు" అని వ్రాయబడియున్నది (గలతీ. 3:11–13).

"తారుమారుగానున్న వివాదాస్పదమైన భావాలను ఎలా అంచనావేయాలో తెలిసికొనడానికి" "సిలువవైపు చూడుడని" పౌలు గలతీయులకు తెలియజేస్తున్నాడు.

## ముగింపు

ఈ దినపు చర్చనీయాంశంతో యోహాను సువార్త యొక్క పఠనము సంబంధం కలిగియుంటుంది. "నేను భూమిమీదనుండి పైకెత్తబడినయెడల అందరిని నావద్దకు ఆకర్షించు కొందునని" ప్రభువైన యేసు ప్రకటించాడు (12:32). సిలువ మన హృదయాలను లాగుకొంటుంది, మనకొరకు మరణించిన ఆశ్చర్యకరమైన రక్షకుడు మనలను తనవైపుకు

ఆకర్షించుకుంటాడు.

అతని చిన్నతనంలో దాదాలాంటి వాడొకడు బిల్ బ్రిడ్జివాటర్‌ను బాధించేవాడట. అతని జన్మ దినాన బిల్‌కు యివ్వబడిన ప్రత్యేకమైన రింగును అతడు తీసికున్నాడట. బిల్ రోజూ తన రింగుకొరకు అతణ్ణి అడుగుతుండేవాడట. అయితే తన నడి రెక్కలమీద అతడు ఎంత గట్టిగా కొట్టగలడో అంత గట్టి దెబ్బ తింటే దానిని బిల్‌కు తిరిగి యిస్తానని ఆ దాదా అనేవాడట. బాధకు భయపడి ఆ రింగు తీసికొనకుండానే బిల్ వెళ్లిపోయేవాడట. ఒక రోజున, లారీ డేవిస్ అనే బిల్ యొక్క స్నేహితుడు ఆ దెబ్బ తాను తింటానని ఆ జులాయితో అన్నాడట. ఆ బాధించేవాడు లారీని గుద్ది ఆ రింగును తిరిగి యిచ్చివేశాడట.

తన చిన్ననాటి జ్ఞాపకాలను తలంచుకొంటూ బ్రిడ్జివాటర్ యిలా వ్రాశాడు: "ఆ రింగు ఏమయిందో యీ నాటికి నాకు ఏ ఐడియా లేదుగాని, లారీ నా కొరకు చేసిన దానిని నేనెన్నడు మరువలేను, ఆ దినాన అతడు నా కొరకు ఆ గుద్దు తిన్నాడు."

కలత చెందించిన ఆ వారం తరువాత, నేడు క్రీస్తు యొక్క సిలువ కోలుకునేటట్టు మనకు సహాయం చేస్తుంది. నూతన బాధాకరమైన సవాళ్లను మనం ఎలా ఎదుర్కోవాలో అది మనకు చూపుతుంది. అది మన హృదయాలలో హత్తుకొని దేవుని వైపుకు అది మనలను మరలించుతుంది.